DYNAMIC EDITION
వాయిస్ టుడే
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 2
శనివారం, నవంబరు 18, 2023
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

# స్కూలు బస్సు కింద పడి మూడేళ్ల చిన్నారి మృతి

హైదరాబాద్ (వాయిస్ టుడే): స్కూల్ బస్సు కింద పడి మూడేళ్ల చిన్నారి మృతి చెందింది. జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆనంద్ నగర్ ఎక్స్ సర్వీస్ మెన్ కాలనీలో ఘటన చోటు చేసుకుంది. సోదరుడికి తోడుగా స్కూల్ బస్సు వద్దకు చిన్నారి భవిష్య వచ్చింది. ప్రమాదవశాత్తు రచన గ్రామర్ హైస్కూల్ బస్సు ముందు చక్రాల కింద పడి మృతి చెందింది. బస్సు డ్రైవర్ ప్రవీణ్ నిర్లక్ష్యమే చిన్నారి మృతికి కారణమని స్థానికులు భావిస్తున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.





# రేపు ఇండియా - ఆస్ట్రేలియా మధ్య ఫైనల్స్

## పిచ్ ను పరిశీలించిన రోహిత్ శర్మ, రాహుల్ ద్రావిడ్

## ఫస్ట్ బ్యాటింగ్ చేసే వాళ్లకు పిచ్ సహకరిస్తుందని సమాచారం

వరల్డ్ కప్ 2023 తుది అంకానికి చేరుకుంది. అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో రేపు ఇండియా - ఆస్ట్రేలియా జట్ల మధ్య ఫైనల్స్ జరగనుంది. ఈ మెగా టోర్నీలో ఇంత వరకు ఓటమిని ఎరుగని టీమిండియా ఫైనల్స్ లో సైతం సత్తా చాటి, ప్రపంచకప్ ను కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఉంది. అహ్మదాబాద్ లో టీమిండియా ప్రాక్టీస్ సెషన్ కూడా మొదలు పెట్టింది. హెడ్ కోచ్ రాహుల్ ద్రావిడ్ తో కలిసి కెప్టెన్ రోహిత్ శర్మ పిచ్ ను పరిశీలించాడు. బీసీసీఐ పిచ్ క్యూరేటర్లు ఆశిష్ భౌమిక్, తపోష్ ఛటర్జీ సహా స్థానిక క్యూరేటర్ జయేశ్ పటేల్ తో కాసేపు మాట్లాడారు. మరోవైపు, ఈ వరల్డ్ కప్ లీగ్ దశలో ఇదే స్టేడియంలో భారత్ - పాకిస్థాన్ తలపడ్డాయి. ఆ మ్యాచ్ కు నల్లమట్టితో కూడిన పిచ్ ను రూపొందించారు. ఇప్పుడు కూడా అదే రకమైన పిచ్ ను తయారు చేసినట్టు సమాచారం. ఆశిష్ భౌమిక్, తపోష్ ఛటర్జీలతో పాటు బీసీసీఐ జీఎం (డొమెస్టిక్ క్రికెట్) అభే కురువిల్లా పిచ్ ను క్లోజ్ గా మానిటర్ చేశారు. ఫైనల్స్ కోసం స్లో ట్రాక్ రెడీ చేసినట్టు సమాచారం. తొలుత బ్యాటింగ్ చేసే జట్టుకు అడ్వాంటేజ్ ఉండొచ్చని స్టేట్ అసోసియేషన్ క్యూరేటర్ ఒకరు తెలిపారు. తొలుత బ్యాటింగ్ చేసే జట్టు భారీ స్కోరు సాధించే అవకాశం ఉందని చెప్పారు. 315 పరుగులు చేస్తే సెకండ్ బ్యాటింగ్ చేసే జట్టుకు ఇబ్బంది తప్పదని అభిప్రాయపడ్డారు.



# తెలంగాణలో కుటుంబ పాలన నడుస్తోంది

## కేంద్ర హోంమంత్రి అమిత్ షా



గద్వాల(వాయిస్ టుడే): జోగులాంబ శక్తి పీఠం కోసం మోదీ సర్కార్ 70 కోట్లు ఇస్తే కేసీఆర్ ప్రభుత్వం ఆ నిధులను ఖర్చు చేయలేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. శనివారం నాడు అమిత్ షా గద్వాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ..“కేసీఆర్ ఇచ్చిన హామీలు ఏవి నెరవేర్చలేదు. గుర్రం గడ్డ వంతెన, గట్టులిఫ్ట్, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయలేదు. వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే అంశం కేసీఆర్ కేంద్రం దృష్టికి తీసుకు రాలేదు. బీజేపీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తక్షణమే అమలు చేస్తాం. 52 శాతం బీసీ ఓటర్లు 130 కులాలున్న బీసీలను కేసీఆర్ ప్రభుత్వం విస్మరిస్తోంది. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీసీని సీఎం చేస్తాం.

బీసీలకు బడ్జెట్‌లో బీజేపీ ప్రభుత్వం 3,300 కేటాయిస్తే.. కేసీఆర్ 77 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. టీఎస్పీఎస్సీ పరీక్షల రద్దు, పేపర్ లీక్‌లతో నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయారు. ప్రవల్లిక ఆత్మహత్యకు ప్రభుత్వమే కారణం. బీజేపీ ప్రభుత్వం ఏర్పడగానే రెండున్నర లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుతాం. ముస్లిం మతపర రిజర్వేషన్లు రద్దు చేస్తాం. దేశంలో, రాష్ట్రంలో 2జీ, 3జీ, 4జీ కుటుంబ పాలన నడుస్తోంది.

2జీ కేసీఆర్ - కేటీఆర్, 3జీ ఓవైసీ మూడు తరాలు, 4జీ గాంధీ 4 తరాలు దేశాన్ని, రాష్ట్రాన్ని ఏలాయి. తెలంగాణలో బీఆర్‌ఎస్‌కు విముక్తి కల్పించండి. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ అవినీతి మయంగా మారింది. కాంగ్రెస్ పార్టీ అయోధ్యలో రామ మందిర నిర్మాణాన్ని 70ఏళ్లు నాన్చింది. జనవరి 22వ తేదీన అయోధ్య రామ మందిర ప్రతిష్ఠ జరగనుంది. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే ప్రజలందరికీ అయోధ్య దర్శనం ఉచితంగా కల్పిస్తాం” అని అమిత్ షా స్పష్టం చేశారు.



# ధరణి ముద్దు.. పట్వారీ వ్యవస్థ వద్దు.. ఆలోచించి ఓటేయండి: మంత్రి కేటీఆర్

కామారెడ్డి : కాంగ్రెసోళ్లు ధరణి ఎత్తేసి, పట్వారీ వ్యవస్థను తీసుకురావాలని అంటున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ తెలిపారు. పట్వారీ వ్యవస్థ వద్దు.. ధరణి ముద్దు అనేటోళ్లు తమకు ఓటేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కామారెడ్డి నియోజకవర్గం పెద్దమల్లారెడ్డిలో నిర్వహించిన రోడ్ షోలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

ధరణి పోర్టల్‌ను ఎత్తేసి పట్వారీ వ్యవస్థ తీసుకురావాలని కాంగ్రెసోళ్లు అంటున్నారు. పట్వారీలను తీసుకొచ్చి మళ్లీ మన జీవితాలను ఆగం చేస్తారట..? రైతులను చావగొట్టి దళారుల రాజ్యం తెస్తామని అంటున్నారు. 24 గంటల కరెంట్ కావాలంటే కేసీఆర్‌కు ఓటేయండి. పట్వారీ వ్యవస్థ వద్దు.. ధరణి ముద్దు అనేటోళ్లు మాకు ఓటేయండి. ధరణిలో కూడా ఇబ్బందులు ఉండొచ్చు. ఏమన్నా చిన్న చిన్న ఇబ్బందులు ఉంటే మంచిగా చేసుకుందాం. ఎలుకలు ఉన్నాయని చెప్పి ఇల్లును కాలబెట్టుకోం కదా..? ధరణి కూడా 90 శాతం మంచిగా ఉన్నది. ఆ పది శాతం కూడా సరి చేసుకుందాం. పాత పట్వారీ వ్యవస్థ వద్దు అని కేటీఆర్ స్పష్టం చేశారు.

### కేసీఆర్ రాకతో కామారెడ్డి రూపురేఖలు మారిపోతాయి..

ఎన్నటికైనా మనోడు మనోడు అయితడు.. మందోడు మందోడు అయితడు. తెలంగాణపై కేసీఆర్‌కు ఉండే ప్రేమ రాహుల్, మోదీకి ఉంటదా..? మరి మనోడిని గెలిపించుకుందామా..? లేకపోతే ఢిల్లీ వాళ్లను నెత్తి మీద పెట్టుకుందామా..? ఆలోచించండి. కామారెడ్డికి వస్తున్న కేసీఆర్‌ను ఆశీర్వదించండి. ఈ ప్రాంతం రూపురేఖలు మారిపోతాయి. కేసీఆర్ వచ్చిండు అంటే బ్రహ్మాండమైన అభివృద్ధి ప్రతి గ్రామంలో జరుగుతుంది. మీ పొలాలకు కాళేశ్వరం నీళ్లు వస్తాయి. ఇప్పటికే కాళేశ్వరం జలాలు మంచిప్ప దాకా వచ్చాయి. రాబోయే ఏడాదిలో మీదాకా తీసుకొచ్చే బాధ్యత నాది. మీ అందరి ఆశీర్వాదం కేసీఆర్‌కు ఇచ్చి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలి అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# జన శక్తి ముందు వందల కోట్లు లెక్క కాదు



ఖమ్మం జిల్లా (వాయిస్ టుడే): జన శక్తి ముందు.. వందల కోట్లు లెక్క కాదని ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి, మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం నాడు పెనుబల్లి మండలం కుప్పెనకుంట్లలో కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో తుమ్మల పాల్గొని మాట్లాడుతూ..“చారిత్రక ఘట్టం సత్తుపల్లితో మొదలవుతుంది. సొంతంగా ఖర్చు పెట్టి అభ్యర్థులను గెలిపించే ఓటర్లు ఉన్న ఏకైక నియోజకవర్గం సత్తుపల్లి మాత్రమే. నేను, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వేర్వేరు కాదు ఒక్కటే. అహంకారంకు, ఆత్మభిమానానికి మధ్య ఇప్పుడు పోటీ జరుగుతుంది. ప్రజల కోసం చిత్తశుద్ధితో యజ్ఞంలా రాజకీయం చేశా. సీతారామ ఇస్తానంటేనే బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో చేరాను. నా చిన్నప్పుడే దివంగత నేత నందమూరి తారక రామారావు నాకు మంత్రి పదవి ఇచ్చారు. నాకు మంత్రి పదవి అవసరం లేదు.. మంత్రి పదవి కోసం నేను కాంగ్రెస్ పార్టీలో చేరలేదు. ముఖ్య మంత్రులు ఉన్న నియోజకవర్గాలతో పోలిస్తే సత్తుపల్లి నెంబర్ వన్. 80, 90 ఏళ్లలో కూడా కాంగ్రెస్ పార్టీ జెండాను మోసేందుకు వస్తున్నారు.

సత్తుపల్లి అభ్యర్థి మట్టా రాగమయిని గెలిపిస్తే మేం గెలిచినంత సంతోష పడతాం. ప్రజల శక్తి ముందు వందల కోట్లు లెక్క కాదు. పది రోజులు మీరు కష్టపడాలి.. ఆ తర్వాత మేం కష్టపడతాం. ప్రజా అభిమానంతో 40 ఏళ్లుగా ప్రజల ముందు ఉంటున్నాను. డిసెంబర్ 9వ తేదీన కాంగ్రెస్ పార్టీ ఏర్పడుతుంది. దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరిస్తాం. ఈ ఎన్నికలు అహంకారానికి ఆత్మ గౌరవనాకి మధ్య పోరాటం. ఎన్టీఆర్ రాజకీయ జన్మ ఇస్తే సత్తుపల్లి ప్రజలు ఆశీర్వదించారు. జలగం వెంగళరావు నేను సత్తుపల్లి కీర్తి ప్రతిష్టలు పెరిగేలా రాజకీయం చేశాం. వెంసూరు లిఫ్ట్....బేతుపల్లి కాల్వ పూర్తి చేసి సాగు నీటి కష్టాలు దూరం చేశా. గోదావరి జలాలతో సత్తుపల్లిని సస్య శ్యామలం చేయడం కోసమే బీఆర్‌ఎస్‌లో చేరా. అవినీతి అరాచక రాజకీయాలు తరమి కొట్టాలని కాంగ్రెస్ పార్టీలో చేరాం. వంద , రెండు వందల కోట్లు అధికార పార్టీ ఖర్చు పెట్టినా గెలుపు కాంగ్రెస్ పార్టీదే. సత్తుపల్లి కాంగ్రెస్ అభ్యర్థి రాగమయిని గెలిపించాలి”అని తుమ్మల పిలుపునిచ్చారు” అని తుమ్మల పేర్కొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో అస్వస్థతకు గురైన కవిత!

జగిత్యాల (వాయిస్ టుడే): ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు అస్వస్థతకు గురయ్యారు. ఎన్నికల ప్రచార రథంలోనే కవిత కళ్లు తిరిగి పడిపోయారు. ఇటిక్యాల రోడ్‌షోలో ఆమె స్పృహ తప్పిపడిపోయారు. డిహైడ్రేషన్ కారణంగా స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. విశ్రాంతి తీసుకునే క్రమంలో అక్కడ చిన్నారితో కవిత ముచ్చటించారు. దీనిపై కల్వకుంట్ల కవిత ట్విట్టర్‌లో స్పందిస్తూ .. ‘నేను ఆరోగ్యంగానే ఉన్నాను. చిన్నారితో కాసేపు ముచ్చటించిన తర్వాత మరింత ఉత్సాహం వచ్చింది. ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నాను’ అని పేర్కొన్నారు. చిన్నారితో ముచ్చటిస్తున్న వీడియోను ఆమె పోస్ట్ చేశారు. డిహైడ్రేషన్ కారణంగా స్వల్ప అస్వస్థతకు గురై కాసేపు విశ్రాంతి తీసుకున్న కవిత ప్రచారాన్ని యధావిధిగా కొనసాగించారు.



# డిసెంబర్ 9న డెఫినెట్‌గా క్లీన్ షేవ్‌తో కనిపిస్తా

హైదరాబాద్ (వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నేడు ఆయన ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. డిసెంబర్ 9న డెఫినెట్‌గాక్లీన్ షేవ్‌తో కనిపిస్తానన్నారు. తమ మేనిఫెస్టో అద్భుతంగా ఉందన్నారు. కానీ 420 లకి అన్ని 420 లాగే కనిపిస్తాయని విమర్శించారు. బీఆర్‌ఎస్ నేతలు మెంటల్‌తో రబ్బిష్ మాట్లాడుతున్నారన్నారు. కర్ణాటక వెళ్లి వచ్చానని.. అక్కడి గ్యారెంటీ స్కీములు అమలవుతున్నాయన్నారు. మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి అంశానికి కట్టుబడి ఉంటామని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.



# వరల్డ్‌కప్ ఫైనల్ రోజున ఢిల్లీలో మద్యం అమ్మకాలు బంద్ !



న్యూఢిల్లీ: ఇండియా, ఆస్ట్రేలియా మధ్య రేపు వన్డే వరల్డ్‌కప్ ఫైనల్ జరగనున్న విషయం తెలిసిందే. ఇక రేపే ఢిల్లీలో మద్యం దుకాణాలను బంద్ చేస్తున్నారు. ఆ నగరంలో ఆదివారం ఎటువంటి మద్యం సేల్స్ ఉండవు. మద్యం అమ్మకాలకు .. క్రికెట్‌కు ఎటువంటి లింకు లేదు. కానీ, ఛాత్ పూజ వల్ల ఢిల్లీలో మద్యం సేల్స్ ఉండవని ఎక్సైజ్ కమీషన్ వెల్లడించారు. కమీషనర్ కృష్ణ మోహన్ ఉప్పు తన అధికారిక ఆదేశాలను జారీ చేశారు. ఛాత్ పూజ పండగ ఉన్న కారణంగా ఆదివారం మద్యం షాపులను మూసివేస్తున్నట్లు ఆయన చెప్పారు. యూపీ, బీహార్ రాష్ట్రాల్లో ఛాత్‌పూజను ఘనంగా నిర్వహిస్తారు. నాలుగు రోజుల పాటు ఈ వేడుక జరుగుతుంది. మార్చి 8 హోలీ, అక్టోబర్ 2 గాంధీ జయంతి, అక్టోబర్ 24 దసరా, నవంబర్ 12 దివాళీ పండుగల వేళ కూడా నగరంలోని 637 మద్యం షాపులను మూసివేశారు. మళ్లీ డిసెంబర్ 25వ తేదీన క్రిస్మస్ సందర్భంగా మద్యం దుకాణాలను మూసివేస్తారు.

## షాదాబ్‌లో బిర్యానీ.. మొజంజాహీలో ఐస్‌క్రీం..

# నగరంలో అర్ధరాత్రి మంత్రి కేటీఆర్ సందడి



తెలంగాణ శాసనసభ ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో ప్రధాన పార్టీలు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఎన్నికల వేళ బిజీబిజీగా గడుపుతున్నారు. వీలైనంతగా జనంలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. అధికారిక కార్యక్రమాలతో పాటు ఎన్నికల సభలు, సమావేశాలు, రోడ్‌షోలు, టీవీ ఇంటర్వ్యూలతో తీరిక లేకుండా గడుపుతున్నారు. ఇందులో భాగంగానే గత వారం నగరంలోని ప్రముఖ నీలోఫర్ కేఫ్‌లో సందడి చేసిన కేటీఆర్.. గతరాత్రి షాదాబ్ హెూటల్‌కి వెళ్లి అందరినీ ఆశ్చర్యపరిచారు.

శుక్రవారం ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల్లో రోడ్ షోలు ముగిసిన అనంతరం మంత్రి కేటీఆర్.. నేరుగా చార్మినార్ సమీపంలోని ఫేమస్ షాదాబ్ రెస్టారెంట్‌కు వెళ్లారు. మంత్రిని చూసిన అక్కడున్న వారు ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. ఈ సందర్భంగా బిర్యానీ ఆర్డర్ చేసిన మంత్రి కేటీఆర్.. సామాన్య ప్రజలతో కలిసి కూర్చొని తిన్నారు. అక్కడున్న వారితో కాసేపు సరదాగా ముచ్చటించారు. అనంతరం అక్కడి నుంచి మొజంజాహీ మార్కెట్‌కు వెళ్లారు. అక్కడ ఫేమస్ ఐస్ క్రీమ్ షాపులో ఐస్‌క్రీమ్ రుచి చూశారు. కేటీఆర్ రాకతో ఆ రెండు ప్రాంతాలు సందడిగా మారిపోయాయి. మంత్రిని చూసేందుకు, సెల్ఫీలు దిగేందుకు, కరచాలనం చేసేందుకు ప్రజలు ఎగబడ్డారు. ఈ ఆకస్మిక పర్యటనలో ప్రభుత్వ పనితీరు గురించి ప్రజలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనకు సంబంధించిన ఫొటోలను కేటీఆర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. ప్రస్తుతం అవి వైరల్ అవుతున్నాయి.



## ప్రతి ఓటు విలువైనదే.. 30న అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి : మంత్రి కేటీఆర్

హైదరాబాద్ (వాయిస్ టుడే): ప్రతి ఓటు విలువైనదే.. పౌరులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. ఓటు హక్కు వినియోగంపై మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. నవంబర్ 30వ తేదీన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి. పట్టణ ప్రాంతాల్లో 50 శాతం కంటే తక్కువ పోలింగ్ నమోదు అవుతుందని విమర్శలు ఉన్నాయి. ఈ సారి ప్రజలంతా పెద్ద ఎత్తున ఓటింగ్‌లో పాల్గొనాలి. ఓటు హక్కు వినియోగించుకోవడం పౌరులందరి బాధ్యత. మీరు ఓటు వేయండి.. ఇతరులు కూడా ఓటేసేందుకు ప్రోత్సహించండి. బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలుస్తున్న ప్రజలందరికీ ధన్యవాదాలు. సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ అద్భుత ప్రగతి సాధించింది. గడిచిన తొమ్మిదేండ్లలో తెలంగాణ ఉన్నత శిఖరాలకు చేరింది. భవిష్యత్‌లో అభివృద్ధి కొనసాగేందుకు బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలి అని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.



## కాంగ్రెస్‌లో చేరిన వెంటనే రాములమ్మకు కీలక బాధ్యతలు

హైదరాబాద్ (వాయిస్ టుడే): బీజేపీలో ప్రాధాన్యం దక్కకపోవడంతో విజయశాంతి ఆ పార్టీని వీడి నిన్న కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. నిన్న అలా చేరారో లేదో.. ఇవాళ ఆవిడకు కాంగ్రెస్ పార్టీ కీలక పదవి అప్పగించింది. ప్రచార, ప్లానింగ్ కమిటీ చీఫ్ కోఆర్డినేటర్‌గా విజయశాంతిని కాంగ్రెస్ అధిష్టానం నియమించింది. కన్వీనర్లుగా సమరసింహారెడ్డి, పుష్పలీల, మల్లు రవి, కోదండరెడ్డి, నరేందర్‌రెడ్డి, యరపతి అనిల్, రాములు నాయక్, పిట్ల నాగేశ్వరరావు, ఒబేదుల్లా కొత్వాల్, రమేష్, పారిజాతరెడ్డి, సిద్దేశ్వర్, రామ్మూర్తి నాయక్, అలీ బిన్ ఇబ్రహీం, దీపక్ జాన్‌ను నియమించింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన కొన్ని గంటల్లోనే ఆమెకు కీలక పదవి దక్కడంతో అభిమానులు సంతోషంలో మునిగి తేలుతున్నారు. బడంగ్‌పేట్ మేయర్ పారిజాత మహేశ్వరం టికెట్ ఆశించారు. అది దక్కకపోవడంతో ఒకింత నిరాశకు గురయ్యారు. దీంతో ఆమెకు ప్రచార, ప్లానింగ్ కమిటీ కన్వీనర్‌గా నియమించి కూల్ చేసింది.

## బిఆర్ఎస్, బిజెపిలు దొందు దొందే....

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హామీల అమలులో విఫలం**

**1000 కోట్లతో అభివృద్ధి చేస్తానంటే వద్దన్నమా...?**

**హుజురాబాద్ కు ఈటెల చేసింది ఏమీ లేదు**

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్....**



హుజురాబాద్ (వాయిస్ టుడే): బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు దొందు దొందేనని, టిఆర్ఎస్ కు ఓటు వేస్తే బిజెపికి వేసినట్లేనని, బిజెపికి వేస్తే బిఆర్ఎస్ కు ఓటు వేసినట్లేనని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం హుజురాబాద్ మండలంలోని పోతిరెడ్డి పేట, వెంకట్రావుపల్లి, సిర్శపల్లి, రాంపూర్, జూపాక, బోత్తలపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజులకు హామీల అమలు చేస్తామని అన్నారు. బిఆర్ఎస్, బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయాలని అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని పక్క రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, అక్కడ 500 రూపాయలకే వ్యా సిలిండర్, కర్ణాటక రాష్ట్రంలో 62 లక్షల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని హామీలన్నీ అమలు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను కాపీ చేసి పింఛన్లు పెంచేస్తామని టిఆర్ఎస్ ప్రభుత్వం చెప్తుందని, ఉన్న పింఛన్లు సమయానికి ఇవ్వడం లేదు కానీ కొత్త పింఛన్లు ఇస్తామని హామీ ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. పదేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఎందుకు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు.

రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. యువకులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు సరైన వసతులు లేవని, తనను గెలిపిస్తే హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో డిజిటల్ లైబ్రరీలతోపాటు స్టడీ సెంటర్లను ఏర్పాటు చేసి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తానని హామీ ఇచ్చారు. వేయికోట్ల నిధులతో హుజురాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని మాటలు చెబుతున్నా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో ఎవరు ఆపారని అన్నారు. మండలానికో ఇంటర్నేషనల్ స్థాయి పాఠశాల ఏర్పాటు చేసి కార్పొరేట్ స్థాయి విద్యానందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. రెండు దశాబ్దాలుగా ప్రజలు ఈటెల రాజేందర్ ను గెలిపిస్తూ వస్తున్నారని, ఈ నియోజకవర్గ ప్రజలను కాదని గజ్వేల్లో పోటీ చేస్తున్నారని తెలిపారు. గజ్వేల్ కు వెళ్లి గజ్వేల్ ముద్దుబిడ్డనని, హుజురాబాద్ కు వచ్చి హుజురాబాద్ బిడ్డనని చెప్తున్నాడని అన్నారు. ఏడుసార్లు అవకాశం ఇచ్చినప్పటికీ ఈ నియోజకవర్గాన్ని ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.



## జనవరి నుంచి అందరికీ కొత్త రేషన్ కార్డులు

**బీజేపీ కాంగ్రెస్ లు మోసగాళ్ల పార్టీలు**

**అందరినీ దోచుకొని బండి సంజయ్ కోట్లు సంపాదించాడు**

**బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్...**

కరీంనగర్ (వాయిస్ టుడే): ఎంపిగా బండి సంజయ్ అందరినీ దోచుకొని కోట్లు సంపాదించాడని..ఓటుకు ఇరవై వేలు ఇద్దామని సిద్ధమయ్యాడని...ఆయన ఇచ్చే డబ్బు మనదేనని తీసుకొని కారు గుర్తుకు ఓటేయాలని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ రూరల్ మండలంలోని ధుబ్బపల్లి, ఫకీర్ పేట, జూబ్లీ నగర్ లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.గ్రామస్థులు గంగులకు డప్పు చప్పుళ్లతో మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. డప్పు చప్పుళ్ల మధ్య ఇంటింటికి తిరుగుతూ ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంపీగా గెలిచి నాలుగేళ్లలో బండి సంజయ్ ఒక్క గ్రామానికి వచ్చింది లేదని మళ్ళీ ఎన్నికలు రాగానే మాయమాటలు చెప్పేందుకు వస్తున్నాడని అన్నారు. బీజేపీ కాంగ్రెస్ నాయకులు కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే కనిపిస్తారని వాళ్లకు ఓట్లు వేయించుకొని మాయం అవడం తప్ప తెలిసిందేమీ లేదని అన్నారు. తాను ఎల్లప్పుడూ మీ కళ్ళ ముందే మీ ఆపదలో అండగా ఉన్నానని గుర్తు చేశారు. బీజేపీ కాంగ్రెస్ లు మోసగాళ్ళ పార్టీలని..యాభై ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ మన బతుకులు చీకటిమయం చేశాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత కోట్ల రూపాయల నిధులతో గ్రామీణ రహదారులన్నీ పూర్తి చేసి గ్రామాల రూపురేఖలు మార్చాం అని అన్నారు. దుబ్బపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నామని గ్రామంలో దళితులు అందరికీ దలితబంధు అందజేస్తామని, మిగిలిన బీసీ బంధు కూడా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. అన్నదాత లను అరిగొస పెట్టి ఆత్మహత్యలకు కారణం అయిన పార్టీ కాంగ్రెస్ అని, బీజేపీ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదని అన్నారు. బీజేపీ కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మితే మన పిల్లల భవిష్యత్ అంధకారం అవుతుందని అన్నారు. జనవరి నుంచి అందరికీ కొత్త రేషన్ కార్డులు, పించన్లు అందేజేస్తమని తెలిపారు. పచ్చని తెలంగాణ పై ఆంధ్రోళ్ల కన్ను పడిందని తెలంగాణ ను కాపాడుకోవాల్సిన బాధ్యత మీ చేతుల్లోనే ఉందని అన్నారు. పదేళ్ల కెసిఆర్ అభివృద్ధి పై గ్రామాల్లో చర్చించాలని..మన ఇంటి పార్టీ అయిన బీ ఆర్ ఎస్ కు ఓటు వేసి కెసిఆర్ చేతులను బలోపేతం చేయాలని కోరారు.



## దొరల తెలంగాణ కావాలా? ప్రజల తెలంగాణ కావాలా?

ఖమ్మం (వాయిస్ టుడే): ఇప్పుడు జరిగే ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్‌ను నిర్ణయించే ఎన్నికలని మధిర కాంగ్రెస్ అభ్యర్థి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ముదిగొండ మండలం లక్ష్మీపురం ఎన్నికల ప్రచారంలో దొరల తెలంగాణ కావాలా? ప్రజల తెలంగాణ కావాలా? అనేది తేల్చుకునే ఎన్నికలు ఇవని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీని దించి కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చుకోవాలనేది ప్రజల్లో ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మధిర అభివృద్ధి కోసం నిధులు తీసుకోస్తామన్నారు. రైతులకు నీటి సమస్య తీర్చడం కోసం శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని భట్టి పేర్కొన్నారు.

మహిళలకు ప్రతి నెల 2500, రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. ముదిగొండ మండలంలో ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఏర్పాటు చేసి విద్యార్థులకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తామని భట్టి తెలిపారు. రాష్ట్రంలో వచ్చే ప్రతి రూపాయి పాలకులు తినకుండా ప్రజలకు పంచేలా చూస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చి పది సంవత్సరాలైనా ప్రజల జీవితాల్లో మార్పు రాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతోందని.. ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలు గెలవబోతున్నామని భట్టి పేర్కొన్నారు.

## హ్యాట్రిక్ కొట్టి తీరతాం



హైదరాబాద్, నవంబర్ 18, (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని పాలకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ధీమా వ్యక్తంచేశారు. పాలకుర్తిలో విస్తృతంగా ప్రచారం చేస్తున్న ఎర్రబెల్లి- టీవీ9తో ప్రత్యేకంగా మాట్లాడారు. ఎంత మంది నడ్డాలు, మోదీలు వచ్చినా కేసీఆర్ మూడుసారి ముఖ్యమంత్రి కావడం తథ్యమని అన్నారు. కేసీఆర్ మూడోసారి సీఎం కాకుండా అడ్డుకోలేరని అన్నారు. ఈసారి బీఆర్ఎస్‌కు 80 సీట్లు కచ్చితంగా వస్తాయన్నారు. ఎన్నికలకు సంబంధించి తన సర్వేలు, అంచనాలు ఎప్పుడు తప్పలేదని ఎర్రబెల్లి తెలిపారు.తెలంగాణలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒకే విడతలో నవంబరు 30న పోలింగ్ జరగనుండగా.. డిసెంబరు 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. పోలింగ్‌కు మరో రెండు వారాలే మిగిలి ఉండడంతో అన్ని రాజకీయ పార్టీలు హెూరాహెూరీగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నాయి.

## నీళ్ల ఘోస లేకుండా చేశాం



నిజామాబాద్, నవంబర్ 18, (వాయిస్ టుడే): నిజామాబాద్ అర్బన్ రోడ్ షో లో మంత్రి హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ..గులాబీ జెండా రాకముందు ఎలా ఉండే ఇప్పుడు పరిస్థితి ఎలా ఉందని, నాడు నీళ్ళ కోసం ఎంతో గోస. ఇప్పుడు అలాంటి పరిస్థితి ఉందా అని ఆయన ప్రశ్నించారు. రేషన్ షాపుల ద్వారా పాత బియ్యం, సన్నబియ్యం ఇవ్వబోతున్నామని ఆయన వెల్లడించారు. మహిళల కోసం సౌభాగ్య లక్ష్మి పథకం అమలు చేయబోతున్నామని మంత్రి హరీష్ రావు తెలిపారు. బీజేపీ వాళ్ళు పేదల కోసం ఒక్క మంచి పని అయినా చేశారా? అని మంత్రి హరీష్ రావు వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే మళ్లీ 400 లకే సిలిండర్ ఇవ్వబోతున్నామని హరీష్ రావు వెల్లడించారు. రైతు బీమా లాగా కోటి కుటుంబాలకు 5 లక్షల బీమా అందించబోతున్నామని, కేసీఆర్ రాకముందు నిజామాబాద్ ఎంత మారిందన్నారు మంత్రి హరీష్ రావు.రఘునాథ్ చెరువు అద్భుతంగా అభివృద్ధి చేశారని, కాంగ్రెస్ ఉన్న నాడు ఇన్వర్టర్స్, కన్వర్టర్ అని ఆయన ఎద్దేవా చేశారు. ఓడ దాటే దాకా ఓడ మల్లన్న, ఓడ దాటినంక బొడి మల్లన్న అన్నట్టుందని, నమ్మి ఓటు వేస్తే నట్టేట ముంచారన్నారు. ఆపద మొక్కులు మొక్కుతున్నారని, ఓట్లు డబ్బాలో పడితే ఎగవెట్టేందుకు చూస్తున్నారన్నారు. కేసీఆర్ గెలిస్తే అందరం బాగు పడతాం. లేదంటే అందరం బాధ పడతామన్నారు మంత్రి హరీష్ రావు. కాంగ్రెస్ కాకమ్మ కథలు నమ్మొద్దు. మోస పోతామని, భూతు మాటల నాయకులకు, భుతుల్లోనే సమాధానం చెప్పాలన్నారు. ఎవరు అవునన్నా కాదన్నా కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అని ఆయన అన్నారు. షబ్బీర్ అలీ కామారెడ్డి లో గెలవలేదు, ఎల్లారెడ్డిలో గెలవలేదు. ఇక్కడకు వచ్చిండన్నారు. అక్కడ చెల్లని షబ్బీర్ అలీ ఇక్కడ ఎలా చెల్లుతాడని హరీష్ రావు అన్నారు.

## మళ్లీ ఐటీ సోదాలు

మిర్యాలగూడ (వాయిస్ టుడే): నల్లగొండ జిల్లా మిర్యాలగూడ లో మరికొందరి రైస్ మిల్లర్ల యాజమానుల నివాసాలలో ఐటీ అధికారుల సోదాలు శనివారం మళ్లీ మొదలయ్యాయి. శుక్రవారం-నిన్న రాత్రి పలువురు రైస్ మిల్లర్లు అస్వస్థతకు గురైన నేపథ్యంలో తనిఖీలకు కాస్త విరామం ఐటి అధికారులు ఇచ్చారు. శనివారం ఉదయం తిరిగి సోదాలు కొనసాగుతున్నాయి.

## పోచారం ప్రాజెక్టులో అన్నదమ్ములు మృతి

మెదక్ (వాయిస్ టుడే): మెదక్ జిల్లాలో విషాదం నెలకొంది. తండ్రి అస్తికలు గంగలో కలిపేందుకు వచ్చి నీటిలో మునిగి అన్నదమ్ములు మృతి చెందారు. మెదక్-కామారెడ్డి జిల్లా సరిహద్దులోని పోచారం ప్రాజెక్టు వద్ద ఘటన జరిగింది. మృతులు కామారెడ్డి జిల్లా రాజంపేట (మం) ఇనాం తండాకు చెందిన హర్యా, బాల్ సింగ్ గా గుర్తించారు. అస్తికలు కలిపేందుకు నీటిలో దిగడంతో ప్రవాహానికి అన్నదమ్ములు కొట్టుకుపోయారు. పోలీసులు, ఈతగాళ్లు మృతదేహాల్ని బయటకు తీసారు.